క్లుప్తంగా

పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం

ఇచ్ఛాపురం రూరల్: అంగన్‌వాడీ కేంద్రాల్లో ప్రభుత్వం సరఫరా చేసే పౌష్టికాహారంతో చిన్నారులు, బాలింతలు, గర్భిణులకు సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని సీడీపీవో పురాణం నాగరాణి అన్నారు. శుక్రవారం ఆమె బూర్జపాడు పంచాయతీ డొంకూరు అంగన్‌వాడీ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా చిన్నారుల హాజరు, లబ్ధిదారులకు అందించే పోషకాహారం సరఫరాలో తేడాలు రావడంతో అసహనం వ్యక్తం చేశారు. సమయపాలన, రికార్డుల నిర్వహణ సరిగా లేకపోతే సంబంధిత కార్యకర్తపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వైస్ ఎంపీపీ దున్న గురుమూర్తి, సర్పంచ్ బుడ్డ కల్యాణ్‌లతో కలిసి లబ్ధిదారులకు వైఎస్సార్ పోషణ కిట్లు అందజేశారు. బలవర్ధకమైన ఆహారాన్ని లబ్ధిదారులు సద్వినియోగపరచుకోవాలని కోరారు. సూపర్‌వైజర్లు నీలవేణి, లావణ్య, పల్లవిలు పాల్గొన్నారు.

వృత్తి దైవంతో సమానం



ఎస్‌ఐ సత్యనారాయణను సన్మానిస్తున్న సీఐ వరప్రసాద్ తదితరులు

సోంపేట: పోలీసు వృత్తి దైవంతో సమానమని, నిస్వార్థంగా ప్రజలకు సేవలందించడం పోలీసుల బాధ్యత అని సీఐ వరప్రసాద్ అన్నారు. సోంపేట సర్కిల్ పరిధిలో ఇటీవల బదిలీపై పోలాకి వెళ్లిన బారువ ఎస్‌ఐ వి.సత్యనారాయణ, ఇతర పోలీసుస్టేషన్లకు బదిలీపై వెళ్లిన సిబ్బందిని పట్టణంలో శుక్రవారం సన్మానించారు. ఈ సందర్భంగా సర్కిల్ పరిధిలో వారు అందించిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో సోంపేట, కంచిలి, బారువ ఎస్‌ఐలు బి.హైమావాతి, ఎస్.బాలరాజు, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

తక్షణ సాయం అందజేత

నందిగాం: మండలంలోని కాపు తెంబూరు గ్రామానికి చెందిన పాడి భాస్కరరావు ఇటీవల మృతి చెందారు. దీంతో ఆయన భార్య ఉషారాణికి వైఎస్సార్ బీమా తక్షణ సాయం కింద రూ.10 వేలను సర్పంచ్ పోలాకి మోహనరావు చేతులమీదుగా శుక్రవారం అందజేశారు. కార్యక్రమంలో వెల్ఫేర్ అసిస్టెంట్ చైతన్య, వలంటీర్లు నూకరాజు, మాధవ్, చిరంజీవులు, కారగ్గి బాబూరావు, కప్పన్న, రామ్మూర్తి, జనార్దన తదితరులు పాల్గొన్నారు.

మెరుగైన వైద్య సేవలు అందించాలి

- మంత్రి సీదిరి అప్పలరాజు



భవనాలు పరిశీలిస్తున్న మంత్రి అప్పలరాజు తదితరులు

కాశీబుగ్గ: ప్రభుత్వ ఆస్పత్రుల్లో మెరుగైన వైద్య సేవలు అందించాలని, అప్పుడే ప్రజలకు నమ్మకం కలుగుతుందని మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు అన్నారు. పలాస ప్రభుత్వ సామాజిక ఆస్పత్రిలో జరుగుతున్న నాడు–నేడు పనులను శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆస్పత్రికి నాడు–నేడు పనుల్లో భాగంగా రూ.5.50 కోట్లు మంజూరయ్యాయన్నారు. ప్రభుత్వం పేద ప్రజల కోసం అనేక సౌకర్యాలు కల్పిస్తోందని, అందరూ సద్వినియోగం చేసుకునేలా ప్రచారం చేయాలని సూచించారు. నిర్మాణం జరిగిన అన్ని బ్లాక్‌లను సూపరింటెండెంట్ డాక్టర్ అగ్గున మేఘన ఆధ్వర్యంలో సందర్శించి పరిశీలించారు. కార్యక్రమంలో ఆస్పత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ డబ్బీరు భవానీశంకర్, డాక్టర్ ఉంగ కిరణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కుళాయి పనులకు శంకుస్థాపన

వజ్రపుకొత్తూరు: మండలంలోని బెండి పంచాయతీ మహదేవిపురం గ్రామంలో రూ.79 లక్షలతో ఇంటింటా తాగునీటి కుళాయి పనులకు వైఎస్సార్‌సీపీ నాయకుడు హనుమంతు వెంకటరావు దొర శుక్రవారం శంకుస్థాపన చేశారు. రూ.700 కోట్లతో జరుగుతున్న ఉద్దానం శుద్ధజల పథకంలో భాగంగా ఈ పనులు చేపడుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ తమ్మినాన శ్రావణి, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి తమ్మినేని శాంతారావు, ఉప సర్పంచ్ తమ్మినేని రామ్మూర్తి, దివ్వల పాపయ్య, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ దుర్యోధన తదితరులు పాల్గొన్నారు.

నిధుల వినియోగంపై చర్చ

ఇచ్ఛాపురం: పురపాలక సంఘానికి ప్రభుత్వం కేటాయించిన టైడ్, అన్‌టైడ్ నిధులను అభివృద్ధికి ఏవిధంగా వినియోగించాలనే విషయంపై, స్థానిక పురపాలక సంఘం కార్యాలయం కౌన్సిల్ సమావేశం మందిరంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజలక్ష్మి అధ్యక్షతన శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డుల్లో సమస్యలను కౌన్సిలర్లు మున్సిపల్ అధికారుల దృష్టిలో పెట్టాలని సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్లు ఉలాల భారతిదివ్య, లాబాల స్వర్ణమణి, కమిషనర్ ఎన్.రమేష్, ఏఈ ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన ప్రతి ఒక్కరికీ పథకాలు



మందస: మాట్లాడుతున్న మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు

- మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు
- జోరుగా 'జగనన్న సురక్ష'

మందస: రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయని మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు అన్నారు. మండలంలోని బుడారిసింగి సచివాలయం పరిధిలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఏ ఒక్కరికీ సాంకేతిక కారణాలతో సంక్షేమ పథకాలు అందకుండా ఉండకూడదనే ఉద్దేశంతోనే జగనన్న సురక్ష ద్వారా సమస్యలు పరిష్కరిస్తున్నామన్నారు. ప్రజలు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో కార్యక్రమంలో ఎంపీపీ డొక్కరి దానయ్య, జెడ్పీటీసీ నవర చంద్రమ్మ, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అగ్గున్న సూర్యారావు, బాలిగాం పీఏసీఎస్ చైర్మన్ సార్ర డిల్లేశ్వరరావు, ఎంపీడీవో వాయలపల్లి తిరుమలరావు, ఏపీఎం గొడబ ప్రసాదరావు, ఎంపీటీసీ సీర లోకనాథం, క్లస్టర్ ఇన్‌చార్జి దల్లి జానకిరావురెడ్డి, నాయకులు ప్రశాంత్‌కుమార్, బృందావన్, అభిమారం, గోవింద్, ఢిల్లీ తదితరులు పాల్గొన్నారు.

పలాస: మండలంలోని పెదంచల గ్రామంలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. సర్పంచ్ వరిశ రామారావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎంపీడీవో ఎన్.రమేష్‌నాయుడు పాల్గొని లబ్ధిదారులకు ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. అలాగే లొద్దభద్ర గ్రామంలో జగనన్న సురక్ష కార్యక్రమం జరిగింది.

కార్యక్రమంలో ఎంపీడీవో రమేష్‌నాయుడు, ఈవోఆర్డీ మెట్ట వైకుంఠరావు, సచివాలయ కన్వీనర్ దువ్వాడ రవి, మాజీ పీఏసీఎస్ అధ్యక్షుడు చింతాడ మాధవరావు తదితరులు పాల్గొన్నారు.

నందిగాం: మండలంలోని కణితూరు గ్రామంలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు రాష్ట్ర కళింగ కార్పొరేషన్ చైర్మన్ పేరాడ తిలక్ ధ్రువపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.



నందిగాం: కణితూరులో ధ్రువపత్రాలు అందజేస్తున్న పేరాడ తిలక్ తదితరులు



పలాస: లొద్దభద్రలో లబ్ధిదారులకు ధ్రువపత్రాలు అందజేస్తున్న అధికారులు



పలాస: పెదంచలలో ధ్రువపత్రాలు అందజేస్తున్న దృశ్యం

గతంలో పింఛన్ అందలేదు



టీడీపీ ప్రభుత్వంలో వారికి ఓటు వేయలేదని నాకు పింఛన్ ఇవ్వలేదు. కానీ జగన్‌బాబు ముఖ్యమంత్రి కాగానే నాకు పింఛన్ మంజూరైంది. రైతు భరోసా ఎటువంటి ఇబ్బందులు లేకుండా వస్తోంది. మా కోడలికి అమ్మఒడి అందుతోంది. ఈ ప్రభుత్వానికి ధన్యవాదాలు.

– సుంకర అప్పారావు, చినవెంకటాపురం గ్రామం, నిమ్మాడ పంచాయతీ

అప్పట్లో పథకాలు ఇవ్వలేదు



మా నిమ్మాడలో గత ప్రభుత్వంలో టీడీపీకి మద్దతు పలకలేదని 30 ఇళ్లకు ఎటువంటి పథకం ఇవ్వలేదు. కానీ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో పార్టీలకు అతీతంగా ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయి. చాలా సంతోషంగా ఉంది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి రుణపడి ఉంటాం.

– కింజరాపు అప్పన్న, వైఎస్సార్‌సీపీ నాయకుడు, నిమ్మాడ గ్రామం

అర్హతే ప్రామాణికంగా... సంక్షేమ పథకాలు



మాట్లాడుతున్న దువ్వాడ వాణి

కోటబొమ్మాళి: టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు స్వగ్రామమైన నిమ్మాడ పంచాయతీలో అర్హతే ప్రామాణికంగా నిష్పక్షపాతంగా సంక్షేమ పథకాలు అందజేశామని వైఎస్సార్‌సీపీ టెక్కలి నియోజకవర్గ సమన్వయకర్త దువ్వాడ వాణి అన్నారు. గ్రామంలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత 30 ఏళ్లలో నిమ్మాడలోని పేద ప్రజలకు కింజరాపు కుటుంబం చేసిన మేలు ఏమీ లేదన్నారు. ఇక్కడి ప్రజలు భయం గుప్పెట నుంచి భయటకు రావాలని, తాము అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని కోరారు. అనంతరం 86 మందికి ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ దుక్క రోజారాణి, ఎంపీడీవో కె.ఫణీంద్రకుమార్, డీటీ ఆర్.మధు, గృహ నిర్మాణ ఏఈ పాపినాయుడు, ఎంఎల్‌వో తారకేశ్వరరావు, స్థానిక నాయకుడు కింజరాపు అప్పన్న, వెలమ కార్పొరేషన్ డైరక్టర్ దుంగ శిమ్మన్న, మండల కో–ఆప్షన్ సభ్యుడు రంజాన్ రాజూబాయ్, ఆలిండియా శ్రీశయన సంఘం ఆర్గనైజర్ తోట మాధవరావు, జేసీఎస్ మండల ఇన్‌చార్జి గెడ్డవలస నాగభూషణరావు, సర్పంచ్‌లు గురువెల్లి కేశవరావు, ఎస్వీ రమణ, వాన ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- నియోజకవర్గ సమన్వయకర్త దువ్వాడ వాణి
- ఆనందపురంలో గడప గడపకూ మన ప్రభుత్వం



లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు వివరిస్తున్న దువ్వాడ వాణి

నందిగాం: ప్రజా సంక్షేమమే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ ధ్యేయమని వైఎస్సార్‌సీపీ టెక్కలి నియోజకవర్గ సమన్వయకర్త దువ్వాడ వాణి అన్నారు. మండలంలోని ఆనందపురంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికీ వెళ్లి ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలను వివరించారు. పేదలకు మేలు చేస్తున్న ప్రభుత్వానికి అండగా నిలవాలని కోరారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక ప్రతీ కుటుంబానికి ఆర్థికంగా మేలు జరిగిందని, మహిళలకు సొంత కాళ్ల మీద నిలబడే శక్తి వచ్చిందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ బాబూరావు, జేసీఎస్ కన్వీనర్ జడ్యాడ జయరాం, కింతల ధర్మారావు, నాయకులు రోణంకి ధర్మారావు, పైల ధర్మారావు, తమిరె ఫాల్గుణరావు, పైల కరుణాకర్, కణితి నారాయణమూర్తి, పోలాకి మోహనరావు, అట్టాడ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

నవరత్నాలతో నవశకం

- జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ



లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు వివరిస్తున్న దృశ్యం

కంచిలి: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తీసుకొచ్చిన నవరత్నాలు పథకాలతో రాష్ట్రంలో నవశకం వచ్చిందని జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ అన్నారు. మండలంలోని ముండ్ల సచివాలయం పరిధిలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త పిరియా సాయిరాజ్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికీ వెళ్లి గత నాలుగేళ్లుగా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. స్థానికుల సమస్యలు తెలుసుకొని పరిష్కారానికి చర్యలు తీసుకున్నారు. ప్రతి ఒక్కరికీ మేలు చేస్తున్న ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో రెడ్డిక కార్పొరేషన్ చైర్మన్ దుక్క లోకేశ్వరరెడ్డి, ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి, ఏఎంసీ చైర్మన్ ఎన్.బాబూరావు, పీఏసీఎస్ అధ్యక్షుడు రాందాసు, జేసీఎస్ అధ్యక్షుడు కె.సురేష్, సర్పంచ్ రామచంద్ర ప్రధాన్, మండల వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు లడ్డుకేశవపాత్రో, ఎంపీటీసీ సభ్యుడు భగవాన్ ప్రధాన్ తదితరులు పాల్గొన్నారు.

పరామర్శ

కవిటి: విజయనగరం జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు(చిన్న శ్రీను) తండ్రి మజ్జి నరసింగరావు ఇటీవల మృతి చెందడంతో ఆయన కుటుంబాన్ని శ్రీకాకుళం జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ శుక్రవారం పరామర్శించారు. ఈ సందర్భంగా మజ్జి నరసింగరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

మానవ అక్రమ రవాణాపై కఠిన చర్యలు

- సీనియర్ సివిల్ జడ్జి శ్రీనివాసరావు



మాట్లాడుతున్న జడ్జి శ్రీనివాసరావు

టెక్కలి: మానవ అక్రమ రవాణా, వ్యభిచారం, బలవంతపు వెట్టి చాకిరీ, లైంగిక దోపిడీ చేస్తే కఠినమైన చర్యలు తీసుకునే విధంగా చట్టాలు రూపొందించారని టెక్కలి ఇన్‌చార్జి సీనియర్ సివిల్ జడ్జి జె.శ్రీనివాసరావు తెలియజేశారు. మానవ అక్రమ రవాణా, దుష్ప్రయోజనాలు, శిక్షలు అంశంపై స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో న్యాయ విజ్ఞాన సదస్సు శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మానవ అక్రమ రవాణాపై విద్యార్థి స్థాయి నుంచి అవగాహన కలిగి ఉండాలన్నారు. కొన్నిచోట్ల పాఠశాలల విద్యార్థులు, కళాశాలల విద్యార్థులను అక్రమంగా తరలించి, వారిచేత చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతుంటారని గుర్తు చేశారు. అటువంటి సంఘటనపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అలాగే మాదక ద్రవ్యాల బారినపడి బంగారు భవిష్యత్‌ను నాశనం చేసుకోవద్దని హెచ్చరించారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు డి.వివేకానంద, ఏజీపీ పి.వైకుంఠరావు, న్యాయవాదులు డి.రాజేశ్వరరావు, కె.వెంకట్రావు, బి.శ్రీనివాసరావు, ఎస్ఐ ఎల్.రామకృష్ణ, ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ జనార్దనరావు తదితరులు పాల్గొన్నారు.

వాడివేడిగా సర్వసభ్య సమావేశం

- స్వయంశక్తి సంఘాల నిధుల మాయంపై రభస



మాట్లాడుతున్న ఎంపీపీ దేవదాస్‌రెడ్డి

కంచిలి: స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి అధ్యక్షతన మండల పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం వాడివేడిగా శుక్రవారం జరిగింది. స్వయంశక్తి సంఘాల రుణాలు మొత్తాన్ని ఫోర్జరీ సంతకాలు పెట్టి మాయం చేయడంపై రభస జరిగింది. ముఖ్యంగా బొగాబెణి గ్రామైక్య సంఘంలో జరుగుతున్న అవినీతి కార్యకలాపాలపై స్థానిక స్వయంశక్తి సంఘాల మహిళలు చేసిన ఫిర్యాదులతో నిజాలు రుజువైనా, సంబంధిత వీవోఏపై ఎందుకు చర్యలు చేపట్టడం లేదని సర్పంచ్ గణప సింహాచలం ప్రశ్నించారు. అదేవిధంగా జాడుపూడి గ్రామైక్య సంఘాల వద్ద వీవోఏ దర్జాగా వసూళ్లు చేపడుతున్నా పట్టించుకోవడం లేదని సర్పంచ్ పలికల ద్రాక్షాయణి ఆరోపించారు. చిన్నకొజ్జిరియా వీవోను మార్పు చేయాలని సర్పంచ్ గొనప సీతారాం కోరారు. ఇలా మండలంలో పలు పంచాయతీల్లో విధులు నిర్వహిస్తున్న వీవోఏలు చేతివాటం ప్రదర్శించినా, సంబంధిత శాఖ అధికారులు పట్టించుకోవడం లేదని పలువురు సభ్యులు విమర్శించారు. వీటిపై వైఎస్సార్ కేపీ ఏపీఎం పి.ఉమారాణి వివరణ ఇచ్చారు.

చర్యలకు తీర్మానం

బొగాబెణి వీవోఏపై చర్యలు చేపట్టాలని కోరుతూ మండల సమావేశంలో ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి, మిగతా మెజార్టీ సభ్యులు తీర్మానించారు. రాకాసి గెడ్డలో చాలా రోజులుగా మరమ్మతులు చేపట్టక పోవడంతో పొలాలకు సరిగ్గా నీరందడం లేదని అంపురం సర్పంచ్ మద్ది మోహిని, కేసరపడ ఎంపీటీసీ సభ్యురాలు మెండ హైమావతిలు సమావేశం దృష్టికి తీసుకొచ్చారు. నువాగడ పంచాయతీ పరిధిలో 15 మంది గిరిజనుల ఇళ్ల విద్యుత్ మీటర్లను ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా తొలగించారని సర్పంచ్ సబితా గొమాంగో తెలిపారు. ఇది సరైన పద్ధతి కాదని ఎంపీపీ దేవదాస్‌రెడ్డి విద్యుత్ శాఖ యంత్రాంగాన్ని తప్పుపట్టారు. సమావేశంలో తహసీల్దార్ ఎస్.హైమావతి, ఎంపీడీవో చల్లా శ్రీనివాసరెడ్డి, పీఏసీఎస్ అధ్యక్షుడు గుమ్మడి రామదాసు, ఏఎంసీ అధ్యక్షుడు బి.మోహనరావు, మండల వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు లడ్డుకేశవపాత్రో తదితరులు పాల్గొన్నారు.

'న్యాయం జరిగేలా చర్యలు'

టెక్కలి: మేజర్ పంచాయతీలో పారిశుద్ధ్య కార్మికులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని వైఎస్సార్‌సీపీ టెక్కలి నియోజకవర్గ సమన్వయకర్త దువ్వాడ వాణి అన్నారు. పంచాయతీ కార్మికుల వేతనాల పెంపు విషయమై ఆయా కార్మికులంతా శుక్రవారం దువ్వాడ వాణిను కలిసి సమస్యలను విన్నవించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా నిబంధనల మేరకు వేతనాలు అందేవిధంగా చూస్తామన్నారు. వేతనాల పెంపుపై ప్రభుత్వానికి నివేదిస్తానన్నారు. దీంతో కార్మికులంతా విధుల్లోకి చేరుతామని తెలిపారు.

పీహెచ్‌సీల అభివృద్ధికి కృషి



సమావేశం నిర్వహిస్తున్న దృశ్యం

సోంపేట: పీహెచ్‌సీల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తోందని ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాస్ అన్నారు. మండలంలోని కొర్లాం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అభివృద్ధి కమిటీ సమావేశాన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో శుక్రవారం నిర్వహించారు. ఆరోగ్య కేంద్రం సమస్యలు, పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలు గురించి చర్చించారు. ఆరోగ్య కేంద్రంలో ఇటీవల రెడ్డిస్ ల్యాబ్ సహకారంతో ఏర్పాటు చేసిన ల్యాబ్ ఈ ప్రాంత ప్రజలకు ఉపయోగపడుతుందన్నారు. సమావేశంలో వైద్యాధికారులు సౌజన్య, వందిత, అభివృద్ధి కమిటీ సభ్యులు ఆర్.గణపతి, టి.మోహన్, ఎం.శంకరరావు తదితరులు పాల్గొన్నారు.

నిధులు మంజూరు చేయాలని వినతి



టీటీడీ చైర్మన్ సుబ్బారెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న ఎమ్మెల్సీ రామారావు దంపతులు

కవిటి: జిల్లాలో యాదవ సామాజిక సంఘ భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని టీటీడీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డిని ఎమ్మెల్సీ నర్తు రామారావు కోరారు. విశాఖపట్నంలోని ఆయన క్యాంపు కార్యాలయంలో శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. కవిటి మండలం ఖాజూరు సమీపంలో భవన నిర్మాణానికి రూ.20 లక్షల నిధులు ఇవ్వాలని, అదేవిధంగా కంచిలిలోని రాధాకృష్ణ మందిరం అభివృద్ధికి టీటీడీ నుంచి ఉదారంగా నిధులు మంజూరు చేయాలని వినతిపత్రం అందజేశారు.

సెక్యూరిటీ గార్డు పోస్టులకు ఎంపికలు

కోటబొమ్మాళి: జీఎంఆర్ రాక్సా సెక్యూరిటీ సర్వీసెస్ సంస్థలో సెక్యూరిటీ గార్డులుగా పనిచేయుటకు ఈనెల 23, 24 తేదీల్లో కోటబొమ్మాళి మండల కేంద్రంలో ఎంపికలు నిర్వహించనున్నట్లు సంస్థ రిక్రూట్‌మెంట్ అధికారి రాజ్‌కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. 10వ తరగతి పాసైన 19 సంవత్సరాలు పైబడిన నిరుద్యోగులకు దేహదారుఢ్య పరీక్షలు నిర్వహించి ఎంపిక చేయనున్నట్లు పేర్కొన్నారు. ఎంపికైన వారికి నెలకు రూ.19 వేల జీతం అందజేస్తామన్నారు. పూర్తి వివరాలకు 82477 051029 నంబర్లను సంప్రదించాలని కోరారు.

సంక్షిప్తంగా..

పరిశుభ్ర గ్రామాలుగా తీర్చిదిద్దండి

వజ్రపుకొత్తూరు: మండలంలో చెత్త సేకరణ చేపట్టడం ద్వారా సర్పంచ్‌లు పరిశుభ్రమైన గ్రామాలుగా తీర్చిదిద్దాలని మండల పరిషత్ ప్రత్యేకాహ్వానితుడు ఉప్పరపల్లి ఉదయ్‌కుమార్ సూచించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద చెత్త సేకరణ బుట్టలను శుక్రవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో సీహెచ్ ఈశ్వరమ్మ, ఈవోపీఆర్డీ డి.తిరుమలరావు, వైస్ ఎంపీపీ వంక రాజు, గొరకల విశ్వనాథం పాల్గొన్నారు.

స్థల పరిశీలన

ఇచ్ఛాపురం: మున్సిపాలిటీ పరిధిలో రైతు బజారు ఏర్పాటు చేయడానికి మార్కెటింగ్ ఏడీ ఎ.కె.రావు శుక్రవారం స్థల పరిశీలన చేశారు. మండల పరిషత్ కార్యాలయం ఎదురుగా ఉన్న స్థలంను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతు బజారు నిర్మాణం కోసం అవసరమైన కార్యచరణను రూపొందిస్తామన్నారు. ఆయనతో పాటు సీడాప్ చైర్మన్ సాడి శ్యామ్‌ప్రసాద్‌రెడ్డి, వార్డు కౌన్సిలర్ జి.ప్రదీప్ తదితరులు ఉన్నారు.

అప్రమత్తంగా ఉండాలి

మందస: అపరిచిత వ్యక్తులతో అప్రమత్తంగా ఉండాలని మందస ఎస్ఐ వై.రవికుమార్ సూచించారు. స్థానిక పోలీసుస్టేషన్‌లో శుక్రవారం ఆయన మాట్లాడుతూ.. దొంగతనానికి ముఠాలుగా వస్తున్నారన్న పుకార్లను నమ్మవద్దని, ఇటువంటి సంఘటనలు ఈ ప్రాంతంలో జరగలేదన్నారు. గిరిజన ప్రాంతమైన సాబకోటలో ఇటువంటి సంఘటన జరిగినట్లు సామాజిక మాధ్యమాల్లో తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు. ఆందోళన చెందవద్దని, పుకార్లు సృష్టించి, ప్రచారం చేయవద్దని కోరారు.

తాగునీటి సరఫరాకు ప్రాధాన్యం

కోటబొమ్మాళి: గ్రామాల్లో తాగునీటి సరఫరాకు అధిక ప్రాధాన్యమిస్తున్నామని జెడ్పీటీసీ దుబ్బ వెంకటరమణారావు అన్నారు. మండలంలోని చిట్టివలస పంచాయతీ తులసిపేట గ్రామంలో బోరుబావి పనులకు శుక్రవారం శంకుస్థాపన చేశారు. మండల పరిషత్ ప్రత్యేకాహ్వానితుడు రోణంకి మల్లయ్య, ఆలిండియా శ్రీశయన సంఘం ఆర్గనైజింగ్ కార్యదర్శి తోట మాధవరావు, పట్టుపురం సర్పంచ్ మెట్ట సింహాచలం, వాన అప్పారావు పాల్గొన్నారు.

పారిశుద్ధ్యంపై దృష్టి సారించాలి

సోంపేట: గ్రామాల్లో పారిశుద్ధ్యంపై పంచాయతీ కార్యదర్శులు ప్రత్యేక దృష్టి సారించాలని ఎంపీడీవో బెందాళం వెంకటరమణ సూచించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో డీపీఆర్‌సీ రీసోర్స్ పర్సన్ ఎ.ఖాన్ ఒక్కరోజు శిక్షణ కార్యక్రమాన్ని పంచాయతీ కార్యదర్శులకు శుక్రవారం నిర్వహించారు. చెత్తతో సంపద తయారీ కేంద్రాలపై పంచాయతీ కార్యదర్శులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. కార్యక్రమంలో ఈవోపీఆర్డీ టి.వాసుదేవు పాల్గొన్నారు.

మున్సిపల్ అత్యవసర సమావేశం నేడు

కాశీబుగ్గ: పలాస–కాశీబుగ్గ మున్సిపల్ కౌన్సిల్ సమావేశం శనివారం నిర్వహించనున్నట్లు మున్సిపల్ చైర్మన్ బి.గిరిబాబు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మున్సిపల్ వైస్ చైర్మన్లు, కౌన్సిలర్లు, కో–ఆప్షన్ సభ్యులు మధ్యాహ్నం 3 గంటలకు జరగనున్న సమావేశంలో పాల్గొనాలని కోరారు.

విద్యార్థినికి అభినందనలు

కవిటి: ఈ ఏడాది ఇంటర్మీడియట్ ఫలితాల్లో కామర్స్‌లో జిల్లా టాపర్‌గా నిలిచిన బడే ఇందిరకు దానేటి చారిటబుల్ ట్రస్టు ఎక్స్‌లెన్స్ అవార్డును శుక్రవారం అందించి అభినందించింది. మండలంలోని కొత్తపాలెంకు చెందిన కేజీబీవీ విద్యార్థిని ఈ అవార్డుకు ఎంపికవ్వడంపై పలువురు అభినందనలు తెలిపారు.

వైఎస్సార్‌సీపీ హయాంలో గ్రామాల అభివృద్ధి

వజ్రపుకొత్తూరు రూరల్: వైఎస్సార్‌సీపీ హయాంలో గ్రామాలు అభివృద్ధి బాటలో పయనిస్తున్నాయని సర్పంచ్ లండ లోలాక్షి, ఎంపీటీసీ సభ్యురాలు మద్దు పరమేశ్వరి అన్నారు. మండలంలోని అక్కుపల్లి శివసాగర్ బీచ్, గ్రామ ముఖద్వారం వద్ద జెడ్పీ నిధులతో పవర్ బోర్‌లకు శుక్రవారం భూమిపూజ చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రామలింగం, పార్టీ నాయకులు మద్దు రాంప్రసాద్, పిన్నాసి ధనరాజ్, అంబటి బాలకృష్ణ, లండ ధనరాజు, కాస రాజాబాబు తదితరులు పాల్గొన్నారు.

మంత్రి పరామర్శ

కాశీబుగ్గ: పలాస–కాశీబుగ్గ మున్సిపాలిటీ 28వ వార్డుకు చెందిన వైఎస్సార్‌సీపీ యువజన నాయకుడు రాజాం సురేష్ తండ్రి రాజాం కామరాజు ఇటీవల మరణించారు. దీంతో ఆయనను మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు శుక్రవారం వారి ఇంటికి వెళ్లి పరామర్శించారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ బోనెల రాము, ఏఎంసీ చైర్మన్ పీవీ సతీష్, జిల్లా వాణిజ్య విభాగ అధ్యక్షుడు బెల్లాల శ్రీనివాసరావు, నాయకులు తూముల శ్రీనివాసరావు, కొవ్వూరు వినోద్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సేవలతోనే గుర్తింపు

వజ్రపుకొత్తూరు రూరల్: విధి నిర్వహణలో చేసిన సేవలతోనే గుర్తింపు లభిస్తుందని సర్పంచ్ కొల్లి భాస్కరరావు, పార్టీ మండల యువజన విభాగ అధ్యక్షుడు కొల్లి రమేష్‌లు అన్నారు. మండలంలోని కొండవూరు ప్రాథమికోన్నత పాఠశాలలో విధులు నిర్వర్తించి, బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులను శుక్రవారం సన్మానించారు.